ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాతీయ వార్తలు

తేది: 09.01.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ధరణి పోర్టల్ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన భూ భారతి చట్టానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు.
2. ఫార్ముల -ఈ రేస్ కు సంబంధించి అవినీతి నిరోధక శాఖ అధికారులు ఈ రోజు మాజీ మంత్రి కె. తారక రామారావును ప్రశ్నించారు.
3. రాష్ట్రంలోని ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్లను మహిళా IAS అధికారులు స్వయంగా తనిఖీ చేసి, రాత్రి బస చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు.
4. నిన్న తిరుపతిలో జరిగన తొక్కిసలాటలో మృతుల కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 25 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించింది.

--------------------------

**"భూ భారతి"కి గవర్నర్ ఆమోదం**

ధరణి పోర్టల్ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన భూ భారతి చట్టానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈరోజు హైదరాబాద్ లో మాట్లాడుతూ

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించి వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

**PN**

------------------------------

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకురావడం జరిగిందని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. హైదరాబాద్ సచివాలయంలోని తన కార్యాలయంలో గ్రీవెన్స్ మాడ్యూల్‌ను మంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఏమైనా సమస్యలు దుర్తైతే indirammaindlu.telangana.gov.in కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదుపై ఎప్పటికప్పుడు తీసుకున్న చర్యల వివరాలు ఫిర్యాదుదారుని మొబైల్ కు మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

**PN**

-------------------------

**ACB – KTR**

ఫార్ములా -ఈ రేస్ కు సంబంధించి అవినీతి నిరోధక శాఖ అధికారులు ఈరోజు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు మాజీ మంత్రి కె. తారక రామారావును ప్రశ్నించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ లోని అవినీతి నిరోధక శాఖ ప్రధాన కార్యాలయానికి తారక రామారావు ఈ ఉదయం వెళ్లారు. ఫార్ములా -ఈ రేస్ లో ఆర్థిక అవకతవకలకు సంబంధించి మాజీమంత్రిని ఏడు గంటల పాటు ప్రశ్నించారు. ఆయన వెంట న్యాయవాది, వ్యక్తిగత కార్యదర్శి ఉన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన తారక రామారావు – అదికారులు అడిగిన ప్రశ్నలకు తగిన సమాధానాలు ఇచ్చానని వారు ఎన్నిసార్లు పిలిచిన విచారణకు వస్తానని తెలియజేశారు.

**SDP**

------------------------

**ED**

ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఈ రోజు సీనియర్ ఐఏఎస్ అధికారి, హెచ్ఎండీఏ మాజీ కమిషనర్ అరవింద్ కుమార్‌ను తమ కార్యాలయంలో ప్రశ్నిస్తున్నారు. ఫార్ములా-ఈ రేసులో అవినీతి ఆరోపణలకు సంబంధించి ఈడీ సమన్లు పంపడంతో అరవింద్ కుమార్ హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో గల ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఈ కేసులో మూడో నిందితుడిగా ఉన్న హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA) మాజీ చీఫ్ ఇంజనీర్ B.L.N. రెడ్డి కి కూడా ఈడీ సమన్లు జారీ చేసింది. బీఎల్ఎన్ రెడ్డి తన సీనియర్ అరవింద్

కుమార్ ఆదేశాలను మాత్రమే పాటించిన్నట్లు విచారణ సందర్భంగా ఈడీకి తెలియజేశారు.

**SDP**

-------------------

**సంక్షేమ హాస్టళ్ల తనిఖీలు**

రాష్ట్రంలోని ప్రభుత్వ బాలికల సంక్షేమ హాస్టళ్లను మహిళా IAS అధికారులు స్వయంగా తనిఖీ చేసి, హాస్టళ్లలో రాత్రి బసచేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో 540 బాలికల సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయని, ఈ హాస్టళ్లలో విద్యాప్రమాణాలు పెంచడంతో పాటు ఇటీవల పెంచిన డైయిట్ చార్జీల ప్రకారం బాలికలకు నాణ్యమైన ఆహారాన్ని అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని పేర్కొన్నారు. హాస్టళ్లలో మహిళా IAS అధికారుల తనిఖీలపై ఈ రోజు సంబంధిత ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలో 540 ఎస్.సి., ఎస్.టి. బీసీ, మైనారిటీ విభాగాల బాలికల హాస్టళ్లున్నాయని, ఈ హాస్టళ్లను తొలిదశలో 29 మంది మహిళా ఐ.ఏ.ఎస్ అధికారులు సందర్శించి ప్రస్తుత పరిస్థితులను స్వయంగా పరిశీలించి, ఈనెల 25 వ తేదీ లోపు తొలిదశ తనిఖీలు పూర్తి చేస్తారని ఆమె తెలిపారు.

**PN**

-----------------------------------

**VANAPARTHY**

వనపర్తి జిల్లా రేవల్లి, గోపాల్ పేట మండలాల్లోని - తలపనూరు,ఏదుట్ల గ్రామాలలో - నాలుగు కోట్ల రెండు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 33/11 కే.వీ. విద్యుత్ సబ్ - స్టేషన్లను - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క - ప్రారంభించారు. అనంతరం - జిల్లా కలెక్టర్ కార్యాలయం లో - సౌర విద్యుత్ ఉత్పాదన యూనిట్ ను - ప్రారంభించారు. ఈ సందర్భంగా - భట్టి విక్రమార్క మాట్లాడుతూ - జనవరి 26వ తేదీ నుండి రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా - తెలంగాణ రైతన్నలకు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు - ప్రభుత్వం 12 వేల రూపాయలు - వారి ఖాతాలో జమ చేస్తామని - తెలియజేశారు.

**(పిటిసి, వనపర్తి)**

-----------------

**SUREKHA**

సంక్రాంతి సెలవుల సందర్భంగా ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రముఖ ఆలయాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్‌ను ఆదేశించారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన వారికి సంతాపం తెలిపిన మంత్రి, తమ సన్నిహితులను, ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

PN

----------------------------------

**రంగారెడ్డి జిల్లా  - దేవాదాయశాఖ భూమి**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ లో కబ్జాకు గురైన 400 కోట్ల రూపాయల విలువ చేసే దేవాదాయ శాఖకు చెందిన భూమిని ఆ శాఖ అధికారులు అక్రమార్కుల నుంచి ఈ రోజు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక అనంత పద్మనాభ స్వామి దేవాలయానికి చెందిన 4.26 ఎకరాల భూమిని కొందరు ఆక్రమించి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించారు. తాజాగా ఈ కేసులో కోర్టులో నెగ్గిన రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో పోలీసు బందోబస్తు నడుమ అక్రమ కట్టడాలను కూల్చివేసి ఆలయానికి చెందిన భూమిని స్వాధీనం చేసుకున్నారు.

**పిటిసి, రంగారెడ్డి**

------------------------

**EX-GRATIA**

వైకుంఠ ఏకాదశి రోజు తిరుపతిలో ఉచిత దర్శనం టోకెన్ల పంపిణీ కేంద్రం వద్ద నిన్న జరిగిన తొక్కిసలాటలో మృతుల కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈరోజు 25 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియాతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ - మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, నిమ్మల రామానాయుడు, పార్థసారథితో కలిసి స్విమ్స్ ఆసుపత్రిని సందర్శించారు.

తొక్కిసలాటపై నారాయణవనం తహాశీల్దార్ చేసిన ఫిర్యాదు మేరకు తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 194 కింద కేసు నమోదు చేశారు. తొక్కిసలాటకు సంబంధించి కుట్ర జరిగిందా అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేస్తున్నారని, ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత ప్రకటించారు. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతి చేరుకుని మృతుల కుటుంబాలను పరామర్శించారు. గాయపడిన భక్తులు చికిత్స పొందుతున్న ఆసుపత్రులను ఆయన సందర్శించారు. ఈ సంఘటనకు సంబందించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**DESK**

----------------------------

**REPUBLIC DAY –GUEST**

ఈ ఏడాది రిపబ్లిక్ డే పరేడ్‌ను చూసేందుకు దాదాపు పది వేల మంది ప్రత్యేక అతిథులను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ ప్రత్యేక అతిథులలో సర్పంచ్‌లు, విపత్తు సహాయ వర్కర్లు, ఉత్తమ పనితీరు కనబరిచిన గజ ఈతగాళ్లు, చేనేత, హస్త కళాకారులు, మన్ కీ బాత్ పాల్గొనేవారు, మై భారత్ వాలంటీర్లు, క్రీడాకారులు, ఈశాన్య రాష్ట్రాల నుండి వచ్చిన అతిథులు, ఉత్తమ స్టార్ట్-అప్‌లు ఉన్నారు.

**NSD**

--------------------------------

**NIZAMABAD**

వేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల సంభవించే పరిణామాలపై తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం పిల్లలకు అవగాహన కల్పించాలని నిజామాబాజ్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు విజ్ఞప్తి చేశారు. ఈరోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీని - కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాష్ట్రాన్ని ప్రమాద రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు భద్రతా ప్రమాణాలు పాటించాలని కోరారు.

**PTC/KMR**

------------------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 9TH JAN, 2025**
**SDP:HR** **(Released at 16:22)** **PAGE NO: 01**

**PRAKASH PURAB:** Prabhandak Committee Gurdwara Saheb Secunderabad (GSS) Prabhandak Committee will organise a "Vishaal Deewan (Mass Congregation) at Classic Garden on Sunday to celebrate the 358th Prakash Purab Birthday of "Guru Gobind Singh”, the tenth and last Sikh Guru and founder of Khalsa Panth. In a press release today, GSS Prabhandak Committee, President S Baldev Singh Bagga said during "Vishaal Deewan" hundreds of Sikh devotees and community members of other faiths will converge. The event will be marked by the recitation of Gurbani Keertans (Holy Hymns) by the reputed Ragi Jathas (religious preachers) to render shabad kirtans. PN 9

**EX-GRATIA:** The Andhra Pradesh government today announced an ex-gratia 25 lakh rupees to the next of kin of the deceased in the stampede that occurred at a centres set for distributing of free darshan tokens in Tirupati for tomorrow’s Vaikunta Ekadasi darshan. State Revenue Minister Anagani Satya Prasad visited

the SVIMS hospital along with his cabinet colleagues Vangalapudi Anitha , Anam Ramanarayana Reddy, Nimmala Rama Naidu and Parthasarathy. Based on a complaint on the stampede made by the Narayanavanam Tahsildar, the Tirupati East Police station has been registered under section 194 of Bharatiya Nyaya Samhita. Six people including five women were killed and 40 injured in the tragic incident that occurred in Tirupati yesterday night. The incident occurred when hundreds of devotees rushed to get their tickets as soon as the counters opened for Vaikunta Dwara Darshanam at Lord Venkateswara Swamy temple on Tirumala. Home Minister Anita announced that authorities are investigating the possibility of a conspiracy relating to the stampede, promising strict action against those found responsible for the tragedy. Chief Minister Chandrababu Naidu arrived in Tirupati and console the deceased families. He also visited the hospitals where injured devotees are undertaking treatment. DESK 17

**TRIBUTES:** Chief Minister Revanth Reddy paid rich tributes to social reformer Fatima Sheikh on her birth anniversary, honoring her lifelong efforts for the upliftment of the oppressed and marginalized communities. Recalling her contributions, the Chief Minister highlighted Fatima Sheikh's role as a courageous ally of Savitribai Phule in the fight against social inequalities. He noted that Fatima Sheikh, recognized as the first Muslim woman teacher of modern India. PN 6



**NIZAMABAD:** Collector Rajiv Gandhi Hanumanthu said parents and school authorities should educate children on the consequences of rash and negligent driving and teach them about traffic rules and good driving sense. Speaking after flagging off a bike rally as part of the national road safety month at Nizamabad district headquarters today, the Collector said prevention of road accidents was everyone's responsibility and urged people to follow safety norms to make the State accident-free. PTC/KMR 7

**ED:** Meanwhile Enforcement Directorate (ED) official today questioning senior IAS officer and former HMDA commissioner Arvind Kumar at its office. Arvind Kumar arrived at the ED office at Basheerbagh in Hyderabad after ED summoned him in connection with alleged financial irregularities in the Formula-E Race deal. This comes a day after former chief engineer of Hyderabad Metropolitan Development Authority (HMDA), B.L.N. Reddy, who was named as the third accused in a FIR lodged by the Anti-Corruption bureau (ACB), was summoned by ED. BLN Reddy informed ED during questioning that he was only following orders from his senior Arvind Kumar. SDP 9

**WANAPARTY:** Deputy Chief Minister Mallu Bhatti Vikramarka said that the Congress government has given priority to the welfare of farmers. The newly established 33/11kv electricity substation in Talpunur, Revalli mandal in Wanaparty district was inaugurated today along with Minister Juppalli Krishna Rao and local MLA Megha Reddy. He said that the substations are being set up with the aim of providing continuous electricity to the villages. PTC/WPY 6

**SUREKHA:** A few hours after the stampede in Tirupati, Andhra Pradesh, which claimed six lives, State Endowments Minister Konda Surekha directed the department officials to take strict precautions as large number of devotees are expected at temples during Sankranti holidays. Principal secretary Shailaja Ramaiyer was directed to review the situation at prominent temples regularly and take necessary measures. The Minister condoled the loss of lives and conveyed condolences to the families which lost their near and dear ones. PN 7

**ACB-KTR:** Bharat Rashtra Samithi( BRS) working president and former minister K.Taraka Rama Rao was quizzed by the Anti Corruption Bureau officials today. The questioning went on for over seven hours. Earlier in the day Taraka Rama Rao arrived at the Anti Corruption Bureau's (ACB) headquarters in Banjara Hills in Hyderabad. He was accompanied by his lawyer and personal assistant. The former minister appeared for quizzing by the agency in connection with the alleged financial irregularities in the Formula E Race deal. Speaking to the media prior to heading to the ACB office, Taraka Rama Rao said no matter how many cases are booked against him and his leaders he will fight back and ready to answer any questions. Meanwhile senior party leaders remained alert and monitored the situation from the party headquarters in Telangana Bhavan. SDP 11

**TGSRTC:** The Telangana Road Transport Corporation announced a revision of ticket prices of RTC buses ahead of the Sankranti holidays in Telangana. The ticket fares of certain RTC buses have been hiked by 1.5 percent. These fares will be applicable on January 10, 11, 12, 19 and 20. The TGSRTC is operating 6,432 special buses to clear the rush during Sankranti in Telangana. PN 5

**REPUBLIC DAY – GUEST:** Around ten thousand Special Guests have been invited to witness the Republic Day Parade this year. These special guests include Sarpanches, Disaster Relief Workers, Best Performing Water Warriors, Handloom and Handicraft Artisans, Mann Ki Baat Participants, My Bharat Volunteers, Sports persons, Guests from North Eastern States, and Best Start-Ups. The Defence Ministry said some of the invited guests are carrying out exemplary work to ensure income and employment generation through Self-Help Groups. NSD 7

**PROTEST:** A group of contractors held protests at the Greater Hyderabad Municipal Corporation (GHMC) headquarters demanding payment for unpaid bills. Two contractors who attempted suicide were swiftly rescued by their fellow workers and have been taken to a hospital in Hyderabad for a medical check-up.

Raising slogans like “No payment, No work”, they threatened to stop working on all the civic maintenance projects across Hyderabad. Later they submitted a petition to GHMC Commissioner Ilambarthi, urging immediate release of their dues. SHANKAR 7



**BHU BHARATI:** The State government’s “Bhoo Bharati” Act, aimed at providing a permanent solution to land-related issues, has received approval from Governor Jishnu Dev Varma. The bill was introduced in the Assembly on December 18, 2024, by Revenue Minister Ponguleti Srinivas Reddy. Speaking at secretariat Minister Ponguleti Srinivas Reddy stated that the government would take steps to implement the law at the earliest to ensure improved revenue services for the people of Telangana. He also instructed officials to focus on framing guidelines and policies related to the Act. Revenue Department Principal Secretary Naveen Mittal handed over a copy of the Governor-approved Bhoo Bharati Act to Minister Srinivas Reddy at the Secretariat today. PN 10

**HEADLINES**

1. Governor Jishnu Dev Varma approves Bhu Bharathi bill.
2. Former minister Taraka Rama Rao was quizzed by the Anti Corruption Bureau officials in Formula E race case today.
3. The Andhra Pradesh government announces an ex-gratia 25 lakh rupees to the next of kin of the deceased in the yesterday’s stampede in Tirupati.
4. Around ten thousand Special Guests have been invited to witness the Republic Day Parade this year.

**ORDER**

BHU BHARATHI – ACB KTR – ED – EX GRATIA – SUREKHA –

**BREAK**

WANAPARTY - TRIBUTES – REPUBLIC DAY GUEST – NIZAMBAD – TGSRTC – PROTEST – PRAKASH PURAB- OTHER ITEMS IF ANY....